దొంగనోట్లు

తమిళ మూలం: ఎం. వి. వెంకట్రామ్
తెలుగు అనువాదం: ఆర్. శివరాజన్

నాకు అత్యాశలేదు. ఆయినాను లక్షంగా డబ్బులొస్తాయంటే ఎవరికైనా 'ఆశ' వుంటుంది. అటువంటి అమూల్యమైన అవకాశం, ఒకరోజు తెల్లవారు ఝామున నా మిత్రుడు కుప్పుస్వామి రూపంలో వచ్చి నన్ను తట్టి మేల్కొల్పింది!

వాడి తొందరపాటూ, కంగారూ చూసి, ఏం కొంపమునిగిందో అని భయపడుతూ, 'ఏమిట్రా సన్నాసీ! ప్రొద్దున్నే వూడిపడ్డావ్! ఏమిటీ విశేషం?' అని అడిగాను.

'మొహం కడుక్కుని తొందరగా బయల్దేరు. మా యింటికి వెడదాం. దారిలో ఏదైనా హోటల్లో కాఫీ తాగొచ్చులే! ఒక 'మాంఛి' కబురుంది' అని వాడు ముగించాక నా ప్రాణం కాస్త కుదుటపడింది.

దారిలో కుప్పుగాడు ఆ 'మాంఛి' కబుర్ని వెల్లడించాడు.

ఇబ్రహీంతో కుప్పుస్వామికి రెండేళ్ళుగా పరిచయంవుంది. తిరుచ్చినాపల్లిలో టీ కొట్టు వ్యాపారం నడుపుకుంటున్నాడు. వాడు రెండు రోజులుగా కుప్పుస్వామి యింట్లో మకాం వేసి, ఒక కొత్త వ్యాపారాన్ని గురించి వివరించి, అందులో కుప్పుస్వామిని కూడా పాల్గొమని తెగ రొద పెడుతున్నాడుట.

మా యిద్దరికీ ఆ వ్యాపారం కొత్తది. కాని ఇబ్రహీమ్‌కి అందులో బాగా అనుభవం వున్నది. కుప్పుస్వామికికూడా ఒక 'ఛాన్స్' యిప్పించి వాణ్ణి అమాంతంగా ఒక లక్షాధికారిగా మార్చాలని వచ్చాడుట.

వ్యాపారం ఏమిటో తెలుసా? ఎంతవచ్చినా సరిపోవడంలేదు; నోట్లు ముద్రించి పెట్టుకోవాల్సిందే' అని అప్పుడప్పుడు మనం వినుక్కుంటామే—అదే పనిని 'నాగర్‌కోయిల్' ప్రాంతంలో ఎక్కడో వున్న ఒక అడవి మధ్య, ఒక ముఠావాళ్లు జయప్రదంగా సాగిస్తున్నారట. ఆ ముఠాకు ఇబ్రహీం 'ఏజంటు. అడవిలో ముద్రించబడే నోట్లను సమాజంలో చెలామణి చెయ్యడం ఆయన 'డ్యూటీ'. అసలైన నోట్లకు అయిదురెట్లుం ఆ దొంగనోట్లని యిచ్చేట్టు ఇబ్రహీం చెప్పాడుట.

'చిల్లర వ్యాపారం వద్దంటున్నాడు; అయిదువేలకు పైసా తగ్గినా బేరం చెయ్యడానికి సిద్ధంగా లేదు. ముందు మూడు వేలకు క్రొత్తనోట్లు మార్చియివ్వమని అడిగాను. ఒప్పుకున్నాడు' అన్నాడు కుప్పు.

కొత్త వ్యాపారంలో వున్న అపాయం నన్ను కంగారు పెట్టింది. శ్రీ కృష్ణ జన్మస్థానానికి వెళ్లడానికైనా వెనుదీయని బుద్ధాయికైతే యిది కుదురుతుంది!

'తప్పుడు మార్గం కుప్పూ! నాకిష్టం లేదు' అన్నాను.

'చెప్పేది పూర్తిగా విన్రా! నాకూ ముందు భయంగానే వుండేది. ఇబ్రహీం మాటలనుబట్టి, ఈ వూళ్లోని పెద్ద మనుషులందరూకూడా 'సరకును' కొన్నట్టు తెలుస్తోంది.''

'సరేగానీ, ఒకటికి అయిదు రెట్లుగా సంపాదించి లక్షాధికారివికాగానే నన్ను మర్చిపోతావటోయ్?' అన్నాను నవ్వుతూ.

'పప్పులేకుండా పెళ్లా...! నువ్వులేకుండా

నేను మట్టుకు యిందులో చస్తే దిగను! సుబ్బరామయ్యర్ కూడా మనతో 'వాటా' చేరాడు. చెరొక్క వెయ్యిరూపాయలు' అన్నాడు కుప్పు.

సుబ్బరామయ్యర్ పేరు వినగానే నా కాశ్చర్యం వేసింది. మా పేటలో ఆయన 'బిగ్ షాట్'. ఒట్టల వ్యాపారం. ఆయన కూడా యిందులో 'భాగస్వామి' కాబోతున్నాడని వినగానే, నా మనసు అదోరకంగా సడలింది. నాతో అస్తమానం తిరిగే కుప్పుగాడికి, నా మనసు 'ఇద్దై' పోవడం అర్థమై పోయింది.

'మనం దీన్ని అలవాటు చేసుకోనక్కర్లేదురా! మహాయితే రెండు మూడుసార్లు చేసేసి, 'టప్' మని ఆపేద్దాం' అన్నాడు.

'అది సరేగానీ, ఇబ్రహీం ఎటువంటి వాడు?'

'చాలా నమ్మకస్తుడు. రెండేళ్ళగా వాడితో పరిచయం.'

'సరకు మన యిళ్ళకే వస్తుందా?'

'తంజావూరికి వస్తుంది. అక్కణ్ణుంచి తెచ్చుకోవడం మన బాధ్యత'

'ఇబ్రహీం దగ్గిరే సరకు వున్నదా?'

'లేదు. సరకుకి 'బాస్' మరో వ్యక్తి. వాణ్ణి రేపు తంజావూర్లో కల్సుకుంటాం. వాడే సరకును స్వయంగా మనకు అందజేస్తాట్ట. ఇబ్రహీం ఏజంటు; వాడికి కమిషన్ ముడుతుంది.'

'ఎందుకో నాకు నమ్మకం కుదరడం లేదురా కుప్పు! సొమ్ముతోపాటు పరువు కూడా 'శివగోవిందా' అయిపోతుందేమో ?'

'ఒక్కరోజేగా యీ కష్టం?' అయ్యరే నాకు ధైర్యం చెప్పాడు

మాట్లాడుతూనే కుప్పుస్వామి కొంప చేరుకున్నాం. ఇబ్రహీంను అక్కడ చూశాను. ఎందుకనో వాడిమీద నమ్మకం ఏర్పడలేదు. కాని వాడి మాటల్ని విన్నాక కాస్త నమ్మకం కలిగియేడ్చింది. అయిదురూపాయల నోట్లను, వాడు బల్లమీద, చెత్తబుట్టలో పడేసినట్టు వేశాడు. అబ్బ! ఎంత పరీక్షించి చూసినా వీటికీ మంచినోట్లకీ రవ్వంత తేడా కూడా కన్పించదేం?

'నేను రెండు నోట్లను బజార్లో మార్చాను' అన్నాడు కుప్పు.

'మొదట్లో కాస్త భయంగానే వుంటుంది. తర్వాత చూస్కోండి, మీరే నన్ను వెదుక్కుంటూ వస్తారు. మీ మంచితనాన్ని చూశాకే, మీకు నావల్ల అయిన సహాయాన్ని చెయ్యాలన్పించింది. అందుకే వచ్చాను' అన్న ఇబ్రహీం మాటలను విని, 'వాడు ఖచ్చితంగా కుప్పుగాడ్ని కోటీశ్వరుణ్ణి చేసితీరుతాడు' అనిపించింది నాకు.

చివరకు వాడు అయిదువందలు అడ్వాన్సుగా పుచ్చుకున్నాడు. నేను వెనకాడ్తూ వుండగానే, బేరం కుదిరిపోయింది. మర్నాడు సాయంత్రం నాలుగుగంటలకి తంజావూర్లోని 'రాణిలాడ్జిలో' బాస్‌తోపాటు సరకునికూడా పట్టుకొచ్చి కల్సుకుంటానని వాగ్దానంచేసి ఇబ్రహీం వెళ్లిపోయాడు.

ఆ రోజు రాత్రి నా గుండె 'దడదడ' కొట్టుకోసాగింది. నిద్రపట్టలేదు. కాస్తో కూస్తో నిద్ర పట్టినప్పుడు కలవచ్చింది. 'అయిదురూపాయల నోట్ల కట్టలతో విసురుకుంటున్నట్టు' మంచి కలేదైనా వచ్చి యేడ్వకూడదూ? అన్నీ పాడుకలలే! 'ఒక పెట్టెనిండా సరకుని తెచ్చి పెట్టెను తెరుస్తున్నపుడు 'దభీలు'మని పోలీసులు ఊడిపడి మా ముగ్గుర్నీ అరెస్టు చేసినట్టు, ఇంకా ఇటువంటి పాడు కలల్ని గంపెడు కన్నాను. ఈ పాడు వ్యాపారంనుంచి విరమించుకుంటామన్పించింది. అయ్యర్‌లాంటి మహాపురుషులే చేస్తున్నారుగా? వాళ్లకొచ్చే కష్టమేగా మనకూ వస్తుంది? హాహ్హా... అన్న ధీమా యేర్పడగానే మనసు కాస్త స్థిమితపడింది. ఎట్లాగో తంటాలు పడి రెండుమూడుసార్లు చేస్తే చాలు. తర్వాత మానేద్దాం అనుకున్నాను.

ఆ మర్నాడు నేను, అయ్యర్, కుప్పుస్వామి -- ముగ్గురం తంజావూరికి ప్రయాణమైనాం.

ట్రెయిన్‌లో మేము 'బిజినెస్' గురించి ఒక్క ముక్కకూడా మాట్లాడుకోలేదు. తంజావూర్‌లో కాలు పెట్టిన మరుక్షణమే మేం ముగ్గురం అసలైన దొంగల్లా మారిపోయాం. లక్ష తొంభై కళ్ళు మమ్మల్నే చూస్తున్నట్టు అనిపించింది. గుండెల్లో ఒకటే 'దడదడ'.

రాణీ లాడ్జిలో రూం ఎవరి పేరిట తియ్యాలన్న సమస్య చర్చనీయాంశంగా తయారైంది. 'చచ్చినాసరే నా పేరుమీద గది బుక్ చెయ్యడానికి ఎంతమాత్రం వీల్లేదు' అని ఖచ్చితంగా చెప్పేశాను.

రేపెప్పుడైనా గొడవవస్తే; ఫలానారోజు నేను తంజావూర్లో వున్నట్టు సాక్ష్యం వుండకూడదని నా అంతరాత్మ మెదడుకి నూరిపోసింది. చివరకు అయ్యర్ తన పేరుతో రూం బుక్ చేశాడు. మా ముగ్గురిలో వాడే కాస్త ధైర్యశాలి అనిపించింది.

సాయంకాలం నాలుగు, అయిదు, ఆరు గంటలు దాటినా ఇబ్రహీం వత్తాలేదు. 'ఆరి బద్మాష్' అని వాణ్ణి లోలోపల తిట్టుకుని తృప్తిపడ్డాను. షుమారు ఏడుగంటలకు ఇబ్రహీం గదిలోకొచ్చాడు.

'బాస్ యింకో అరగంటలో వస్తాడు. సొమ్ము రెడియా?' అని అడిగాడు.

'సరకు రెడీయా?' ఎదురు ప్రశ్న వేశాను.

'రెడీ డైరెక్టుగా మెయిల్‌లో వచ్చేస్తుంది. డబ్బు సిద్ధంగా వుందా?'

'ఓ యెస్', అన్నాడు కుప్పు.

'ఎందుకైనా మంచిది. కాస్త జాగ్రత్తగా వుండండి.'

'ఎందుకీ హెచ్చరిక?' నా కంఠం భయాన్ని వ్యక్తం చేస్తూ ధ్వనించింది.

'వ్యాపారం అలాంటిది. మీరు 'ముగ్గురుగా' వచ్చారు. హ్యాం. సరే. నే వెళ్ళి బాస్‌గార్ని పిల్చుకొస్తా' అని ఇబ్రహీం వెళ్లిపోయాడు.

వాడు వెళ్లినతర్వాత, 'సరకుని లాడ్జింగ్‌కే తెస్తానని వూళ్ళో నరికాడు. ఇప్పుడు మెయిలంటాడేమిట్రా?' అని అడిగాను.

'అది మనకు మంచిదేగా?' అన్నాడు కుప్పు.

సుబ్బరామయ్యర్ మొహం చిట్లించాడు.

'మనం చేస్తున్నపని చాలా 'డేంజరస్' పగటివేళలో 'పక్కలు' చూసి మాట్లాడాలి. రాత్రయితే అది కూడా పనికిరాదు,' అని మా యిద్దర్నీ వారించి, వరండాలో కెళ్ళి ఈజీఛేర్‌లో కూలబడ్డాడు అయ్యర్. ఆయన రామభక్తుడు. వెయ్యినూటపదహార్లు రామనామాన్ని స్మరించి శ్రీరామచంద్రమూర్తిని తోడు రప్పించడానికి ప్రయత్నించసాగాడు.

కుప్పుగాడూ, నేనూ గదిలోనే పడుకున్నాం. అయ్యర్ వారించాడు కాబట్టి మా నోళ్లు గట్టిగా మూసుకున్నాం. మాట్లాడాల్సినవన్నీ మా మనసులే వూహించుకున్నా. ఒకరి మొహం మరొకరు చూసుకోవడం తప్ప ఏమీ చెయ్యలేకపోయాం.

మెయిల్ టైం దాటిపోతోంది. బాస్‌గానీ ఇబ్రహీంకానీ పత్తాలేరు. వాళ్ళిద్దరూ రాకుండా వుంటేనే బాగుండు ననిపించింది నాకు.

అదే క్షణంలో అయ్యర్ గదిలో కొచ్చి జాగ్రత్తగా తలుపులు మూసి లోపల గడియ పెట్టాడు. వాడిపోయిన వాడి 'ఫేస్' చూసి అదిరిపడ్డాం.

'ఏమిటి విశేషం?' మా యిద్దరి కంఠాలూ 'కోరస్'గా ధ్వనించింది.

'ఆ చివరిగదిలో వున్నవాళ్ళను చూస్తే అనుమానంగా వుంది.'

'ఎంచేత?'

'మంచినీళ్ళు తాగడానికి పైప్ దగ్గిరికెళ్ళాను. చివరిగదిలో వున్న యిద్దరిలో ఒకడు, నన్ను నీడలా వెంటాడుతూ వచ్చి గోడవెనుక నిల్చున్నాడు. వాళ్ళకి తెలియకుండా 'అబ్జర్వ్' చేశా! ఒకడు వెళ్ళివచ్చిన తర్వాత మరొకడు బయటకెళ్ళి వచ్చాడు. బహుశ భోంచెయ్యడానిక్కాబోలు.'

'ఒకవేళ...'

'సి. ఐ. డీ! లయ్యుంటారేమో? ఏదైనా క్లూ దొరికి వచ్చి, దర్యాప్తు చేస్తున్నారేమో?' కుప్పు గజగజ వొణుకుతూ అడిగాడు.

'అబ్బెబ్బే. నాకలాంటి అనుమానమేమీ లేదు. ఎందుకైనా మంచిది. జాగ్రత్తగా వుంటేసరి. రామూగారూ, మీరు వెళ్ళి భోంచేసి క్యారియర్‌లో మాక్కూడా పట్టుకొస్తారా?'

'హొటల్ వాడ్తో నాకు పరిచయం లేదే...' అన్నాను. నిజానికి ఒంటరిగా వెళ్ళడానికి భయమేసింది

'మీరు వెళ్ళొస్తారా కుప్పుగారూ? నేను ఆ చివరిగది వ్యక్తులమీద 'నిఘా' వేసి వుంచుతాను'

అయ్యర్ చెప్పి ముగిస్తున్నపుడే ఎవరో తలుపులు తట్టారు.

ఊపిరి ఆగిపోయినంతగా ఫీలయ్యాం. బయట ఎవరు? బాసా లేక పోలీసులా?

అయ్యర్ వెళ్ళి తలుపు తెరిచాడు, ఇబ్రహీంతోపాటు మరో వ్యక్తికూడా గదిలోకి వచ్చాడు. అయ్యర్ తలుపులు మూశాడు.

'తలుపులు మూయడమెందుకు? ఎవరైనా చూస్తే అనుమానపడ్తారు. బార్లా తెరిచివుంచండి' అన్నాడా కొత్తవ్యక్తి. మా

దొంగనోట్లు

యిద్దరికీ బుద్ధిచెప్పిన అయ్యర్ ఆ కొత్త వ్యక్తి ఆదేశాన్ని పాటించాల్సి వచ్చింది.

ఆ క్రొత్త వ్యక్తిని పరీక్షగా చూశాను. వాడియొక్క లోతుపాతుల్ని నా అమోఘమైన తెలివితేటలతో ఇట్టే పసిగట్టేయాలనుకున్నాను. చాలా చాలా పెద్దమనిషిలాగా 'రిచ్‌గా' 'ట్రిమ్ము'గా అగుపించాడు. వాడి దుస్తుల్నీ, ఆ ఠీవిని చూస్తే 'సరకు వ్యాపారస్తుడని' ఎవ్వరూ అనుకోరు యమ దర్జాగా వున్నాడు. 'మూడువేలేం ఖర్మ, ముప్ఫయివేలైనాసరే వాడి చేతుల్లో నమ్మి యివ్వొచ్చు' అనుకున్నాను. అతని నామధేయం 'సోమసుందరం' అని తెలియపర్చాడు ఇబ్రహీం.

సోమసుందరం నన్నుద్దేశించి 'మీరేనా సుబ్బరామయ్యర్?' అని అడిగాడు. నేను తల విదిలించి అయ్యర్ని చూపించాను.

'మీ లాంటి పెద్దలు యింత చిన్న మొత్తాలు వ్యాపారం చెయ్యడం ఏమీ బాగోలా...ఒక్కసారిచేసినా అరవై, డెబ్భై వేలైనా చెయ్యొద్దూ' అడిగాడు సోము.

'ఇది సాంపిల్ ఆర్డరేగా? ఒకసారి అలవాటుపడితే ఆ తర్వాత ధైర్యంగా చెయ్యొచ్చు' అన్నాడు అయ్యర్.

'అదీ నిజమే! మీ హోదా గురించి విన్నాకే, యింత చిన్న బేరానికి ఒప్పుకున్నాను. మేము దర్బారు హొటల్లో బసచేశాం. సరకు అక్కడే వుంది, అది సరేగానీ, అడ్వాన్స్ తక్కువగా పంపారే? సగమైనా అడ్వాన్స్ లేకపోతే మేం వ్యాపారం చెయ్యలేం. దేనికైనా మంచిది మరో వెయ్యి రూపాయలు ఇవ్వండి. రాత్రి రెండున్నర బండి మనకు కన్వీనియంట్‌గా వుంటుంది. మీరు ముగ్గురూ వ్యాపారానికి కొత్త. అంచేత సరకుని మీ వూరికే చేర్పించేసి బాకీ సొమ్ము పుచ్చుకుంటాను' అన్నాడు సోము.

మొదట యిచ్చిన అయిదువందలే కాక, నాజూకుగా, మరో వెయ్యికి సోము ప్లాను వెయ్యగానే, నేను కుప్పు మొహాన్ని పురిమి చూశాను. కుప్పు అయ్యర్ మొహాన్ని చూశాడు. అయ్యర్ ఇబ్రహీం మొహాన్ని చూశాడు ఆ తర్వాత ఆరుకళ్ళు మాట్లాడుకున్నై. కనుబాష యెంత మంచిదో అప్పుడు బోధపడింది నాకు. 'ఇబ్రహీం నమ్మకస్థుడే' అన్నట్టు సంజ్ఞచేశాడు కుప్పు.

'నీట్లో దిగనిదే యీదడ మెట్లా?' అని యేడిశాడు అయ్యర్, 'సరే కానీ!' అని సంజ్ఞ చేశాను,

'సొలుకు మూడు కోట్లు సరకు తయారుచేస్తాం. కోయంబత్తూరు మా కేంద్రస్థలం. అక్కడే మా సరుకంతా చెలామణి చేస్తాం. కాని ఇబ్రహీంలాంటి వాళ్ళు వేధిస్తున్నారు. కాబట్టి ఇతర జిల్లాల్లోకూడా కొంత సరఫరా చేస్తున్నాం. అవునా ఇబ్రహీం?' అడిగాడు సోము.

'మా బోటి వాళ్ళుకూడా బ్రతకాలిగదా బాస్?' అని అతి వినయంగా సమాధానమిచ్చాడు ఇబ్రహీం.

'సరకును చూపించకుండానే మళ్ళీ అడ్వాన్స్ అడిగితే...' నేను మెల్లగా మొదలెట్టాను.

సోము మొహం చిట్లించా డు. తన బాస్‌ని అవమానించినట్టు పురిమి చూశాడు ఇబ్రహీం

'ఆపాటి నమ్మకం లేకపోతే అసలు వ్యవహారాన్నే మానేద్దాం' అన్నాడు సోము కటువుగా.

'నమ్మకం లేకా యింతదూరం వచ్చాం? సరే కానివ్వండి రెండున్నర బండికి తప్పక వచ్చేయండి' అంటూ అయ్యర్ పదివంద రూపాయల నోట్లను లెక్కపెట్టి సోముకిచ్చాడు.

అయన, సోముచేతుల్లో డబ్బిస్తున్నప్పుడే, కిటికీనుంచి మమ్మల్నిచూస్తూ కదిలిన ఆకారాన్ని పసిగట్టాడు అయ్యర్.

'వాడే...' అన్నాడు అయ్యర్ భయంతో.

'వాడెవడు?'

'ఆ చివరిగదిలో వీడూ, యింకోడూ వున్నారు. మేం దిగినప్పట్నుంచీ మమ్మల్ని కాపలా కాస్తున్నారు.'

'ఎవరైతే మనకేం? ఈ సమయంలో ఎవర్నిచూసినా మీకు అనుమానంగానే వుంటుంది. సరేగానీ రెండున్నర బండికి వస్తారుగా? మీ కంపార్టుమెంట్లోనే నేనూ వస్తాను.'

ఇబ్రహీం అన్నాడు, 'ఎందుకైనా మంచిది. ఉషారుగా వుండాలి మీ కేదైనా అనుమానంవేస్తే గదిని ఖాళీచేసి సినిమాకు వెళ్ళి, అక్కణ్ణుంచి సరాసరి స్టేషన్‌కు వచ్చేయండి.'

దొంగనోట్లు

ఆ సలహా నాకు నచ్చలేదు. 'రూం ఖాళీ చెయ్యడం బావుండదు. అనుమానానికి చోటుచేస్తుంది. సుబ్బరామయ్యర్‌గార్ని రూంలో నే వుండనీ. నేనూ కుప్పుస్వామీ కలిసి రాత్రి పదిన్నర బండికే వూరెడ్తాం. సర కొస్తే భద్రపర్చాలిగా?' అన్నాను.

నా సలహాను అయ్యర్ వ్యతిరేకించాడు. 'సరుకు మాయింటికేగా రావాలి?' అంచేత నేనే ముందుగా వెళ్తాను. మీ రిద్దరూ సరకుతోసహా వద్దురుగాని' అన్నాడు.

'సరేగానీ, మీలో యెవరైనా రూంలో వుంటారుగా? అవసరమైతె మేం మళ్లీ వస్తాం. లేకపోతే స్టేషన్‌లో కల్సుకుంటాం' అని చెప్పేసి సోము ఇబ్రహీంతోపాటు వెళ్లి పోయాడు.

వాళ్లు వెళ్లినతరువాత మా ముగ్గురి మధ్యా మాటలు పెరిగాయి. ఊరికి క్షేమంగా చేరుకుంటే చాలు అనిపించింది నాకు. సరకుతోపాటు రైలు ప్రయాణం చెయ్యడానికి నామనసు తెగించడంలేదు స్వంత వూరిలోవుంటే అదోకలాంటి 'బలం' వుంటుంది. పొరుగూరిలో ఏం చెయ్యగలం? నాకు మల్లెవాళ్లిద్దరూ ఊహించుకుంటున్నా రన్నదానికి తార్కాణంగా — వాళ్ళుకూడా వూరికెళ్లాలని ప్రయత్నించారు. మేమిట్లా చర్చిస్తున్నప్పుడే, చివరిగది వ్యక్తులు కిటికీ ద్వారా రెండుసార్లు రూంలోకిచూసి వెళ్లిం దాన్ని గమనించాం.

'ముందు ఫోంచెయ్యాలి' అన్నాను.

రాత్రి పదిగంటలయింది. పక్కనున్న ఒక చిన్న హొటల్లో 'టిఫిన్' తినడానికి కూర్చున్నాం. మూడోబల్లదగ్గర ఆ 'చివరిగది ద్రవ్యుల'తోపాటు ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా కూర్చున్నాడు. వాళ్ళు ముగ్గురూ ఏదేదో మాట్లాడుకుంటున్నారు.

టిఫిన్ మా గొంతు దిగడమే కష్టమై పోయింది. తినకముందే కడుపులు నిండినట్టు అనిపించింది. చివరిగది వ్యక్తుల్నీ కానిస్టేబుల్నీ చూస్తూనేవున్నాం ఒకపక్క. వాళ్ళు మా విషయమే పట్టించుకోనట్టుగా ఏదేదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. అయ్యర్‌కి చలిజ్వరం వచ్చినట్టుంది.

'అయితే నే వెళ్తొస్తాను. మీరిద్దరూ తంజావూరు పనులు ముగించుకొని, రేపు రాత్రికల్లా వచ్చేస్తారుగా?' అని అయ్యర్ మమ్మల్ని చూసి కన్నుగీటుతూ, తన గుమాస్తాలకు ఆదేశిస్తున్నట్టు మాట్లాడాడు.

పదిన్నరబండికే వూరెళ్ళడానికి ఆయన పన్నిన కుతంత్రం మా కర్థమైంది. నాకు ఒళ్ళుమండింది. కాని అది హొటలు. పైగా ఆ ద్రవ్యులుకూడాను. ఏంచెయ్యగలం? మేం ఏదీ చెప్పడానికి ఛాన్స్ యివ్వకుండానే,— అయ్యర్ ఒక జట్కాబండిని మాట్లాడుకొని స్టేషన్‌కి తుర్రుమన్నాడు.

లాడ్జి చేరుకోగానే, మా మొహాలు 'దెయ్యందగ్గర లెంపకాయలు తిన్నట్టుగా' మారిపోయాయి. అయ్యర్‌లాగే మేముకూడా సామర్థ్యంగా ఊరికి వెళ్ళిపోవచ్చు. కాని, అడ్వాన్స్ సొమ్ము ఏంకావాలి?

చివరిగది వ్యక్తులను గురించిన భయం మమ్మల్ని తైతక్కలాడించింది. ఎవరు వాళ్ళు? కావాలనే మమ్మల్ని వెంటాడుతున్నారా లేక కాకతాళీయంగా అట్లా జరిగిందా? హొటల్లో వాళ్ళిద్దరూ కానిస్టేబుల్‌తోపాటు తటస్థపడ్డంకూడా కాకతాళీయమేనా? మమ్మల్ని వాళ్ళు చూసీచూడనట్టు వున్న విషయమే మా భయానికి మరింత కారణమైంది.

జీవితంలో నేను యింతపెద్ద నేరం ఎన్నడూ చెయ్యలేదనిపించింది. 'అల్ప సాంగత్యం ప్రాణసంకటం' అని ఊరక అన్నారా?! కృష్ణా రామా అంటూ వున్న వాణ్ణి చిక్కుల్లో యిరికించాడే వెధవ కుప్పుగాడు? నా అభిప్రాయాన్ని బయటికి కక్కేశాను.

'అంత బుద్ధిమంతుడివైతే వెంట పవ్వా వెందుకు? అయినా యిప్పుడేం కొంప మునిగిందని యీ కంగారు? సరకున్న పెట్టెలో మనం ఎక్కొద్దులే,' అన్నాడు.

'కాని ఊళ్ళో దిగ్గానే, స్టేషన్‌నుంచి సరకుని అయ్యర్ యింటికి తీసుకువెళ్ళాలిగా?' అని అడిగాను.

'దానికీ సోమూ బృందమే బాధ్యులు. మన కావిషయం పట్టించుకోవాల్సిన ఖర్మ లేదు.'

'ఆ చివరిగది ఫూల్స్ ఏంచేస్తున్నారు? కిటికీవద్ద ఎవరైనా ఏడిశారా?'

లైట్లు ఆర్పేసి, చీకట్లో కూర్చుని మేం మాట్లాడుకొంటున్నాం. కుప్పు మెల్లిగా లేచి, పిల్లిలా అడుగులేస్తూ

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

ఏజెంట్లు కావలెను
సుప్రసిద్ధమైన "ఎస్‌కార్ట్" ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టరు అమ్మకమునకు 35% కమిషన్ మీద

ఏజెంట్లు కావలెను. నిబంధనలకు, శాంపిల్ ట్రాన్‌సిస్టరునకు వ్రాయండి.
JAGEE CO. (WAPM-57)
Post Box 1115 Delhi-6.

అకాల మరణం
ఎందుకు
దీర్ఘకాలం జీవించండి?

మీరు బలహీనత, కీళ్లనొప్పులు, నరాలదౌర్బల్యం, రక్తహీనతతో బాధపడుతున్నారా? శరీర పాటవం పోగొట్టుకున్నారా? బరువు తగ్గిపోతున్నట్లు, అతి అలసట, మానసికంగా అలసిపోయినట్లు, చించుకు పోయినకళ్లు, ముడతలు పడ్డ ముఖం, పాలిపోయిన వర్చస్సుతో సగం చనిపోయినట్లు, సగం జీవించియున్నట్లు మీకు అనుపిస్తున్నదా? క్రమంగా వయస్సు పైబడుతున్నదా? జుట్టు తెల్లబడుతున్నదా? మీరు అజీర్ణం మలబద్ధం, నిద్రలేమితో బాధపడుతూ యవ్వనపు చైతన్యం, చురుకు కోల్పోయి యుండవచ్చు.

అయితే జీవితంతో ఆటలాడి మీ ఆరోగ్యాన్ని ఉపేక్షచెయ్యకండి. "సుదీర్ఘ జీవితము యొక్క రహస్యము" అనే సవివరమైన ఉచిత పుస్తకానికి వెంటనే వ్రాయండి. ఇది మీకు తోడ్పడి మీ అనారోగ్యాల నన్నిటిని వదిల్చి నిర్దుష్టమైన ఆరోగ్య జీవితాన్ని తిరిగి పొందటానికి, పూర్వీకులవలె నిండు జవసత్వాలను, చైతన్యాన్ని పొందేందుకు మీకు దారిచూపుతుంది. నేడే వ్రాయండి.
JARRYS RESEARCH LABORATORIES
(A.S.) Post Box No 483 CALCUTTA-1

వెళ్ళి, కిటికీ ద్వారా తొంగిచూసి తిరిగొచ్చాడు.

'కిటికీ బయట ఓ తల కన్పించింది' అన్నాడు రహస్యంగా.

'ఒకడి తర్వాత మరొక్కడు 'పారా' చేస్తున్నాడ్రోయ్' అంటున్నప్పుడే నాకంఠం పగిలిపోతున్నట్టు అనిపించింది.

ఛా! భయం ఎంత ప్రాణాంతకమైనది? తప్పకుండా 'రెడ్ హేండెడ్‌గా' పట్టుకు తీర్తారన్న భీతి, నా గుండెల్లో నిప్పంటించింది, హఠాత్తుగా పెద్ద ధనవంతుడినయ్యేబదులు, పెద్ద మోసగాణ్ణి కాబోతున్నానని దిగులుపడ్డాను. పోలీసులకి చిక్కిన విషయం బయటకి పొక్కితే ఊళ్ళోవాళ్ళు ఏమనుకుంటారు ? చాలా మంచివాడన్న పేరుంది నాకు. అంచేతేగా తన కూతుర్ని (ఆరువేల ఐదువందల డెబ్బయిఐదు రూపాయల కట్నం ఇచ్చి) నా కిచ్చి పెళ్ళిచేశాడు మామయ్య ? దొంగ నోట్ల కేసులో పట్టుబడి, ప్రభుత్వానికి 'గెస్టు'గా వెళ్ళినట్టు పత్రికల్లో పడితే నా గతేంకాను ? 'సుప్రసిద్ధ రచయిత రామస్వామి దొంగనోట్ల కేసులో పట్టుబడగా, పదిహేను సంవత్సరాలు కఠినశిక్ష పడింది' అన్నట్టు 'బ్లాక్ క్యాపిటల్స్'లో వేస్తారే పత్రికవాళ్ళు ? పరువు సంగతిని అలావుంచి, నా ముసలితల్లి, పెళ్ళాం బిడ్డల గతేంకాను ? కుప్పుగాడికి ఏ చింతా లేదు. వాడికి వాళ్ళ అమ్మా నాన్నా, ఉద్యోగంలో వున్న తమ్ముళ్ళూ వున్నారు. ఒకవేళ శ్రీ కృష్ణ జన్మస్థానానికి వెళ్ళినా కుప్రాడు నిభాయించుకో గలడు. నా సంగతి అట్లా కాదే ? నా కుటుంబానికి నేనేగా దిక్కు ?

'జరిగిందేదో జరిగిపోయింది. ఎందుకీ భయం ? ఆ చివరి గదిలోని బద్మాషులు మమ్మల్నే గమనిస్తున్నారని ఏమిటి రూఢీ ? ఇవన్నీ మనసులోని భయంవల్ల కలిగే భ్రాంతి', అని అడ్వాన్స్‌గా యిచ్చిన పదిహేనువందలు మా మనసుకు ధైర్యం చెప్పింది. కాని వెధవ 'కోతి—మనసు' గంతులేస్తూ మళ్ళీ అపాయశంఖాన్ని ఊదింది. దొంగతనానికి కూడా ఎంత గుండెధైర్యం అవసరం ? అమ్మబాబోయ్ ! నాలాగే కుప్పుగాడలా తికమక పడ్డం వాడి వేడి నిట్టూర్పులద్వారా గ్రహించేను,

'ఛా ! ఫూలిష్ పనిజేశాంరా. సొమ్ము యివ్వకుండా వుండి వుంటే మనం కూడా అయ్యర్‌లాగే ఊరెళ్ళి వుండొచ్చు' అన్నాడు కుప్పు.

'అయిదుని ఇరవయ్యయిదు చెయ్యాలన్న దురాశ లేకుండావుంటే — మనుషుల్ని చూసి భయపడాల్సిన ఖర్మ వుండేదంట ?...' అన్నాను.

'బుద్ధిమంతుడిలాగా వాగుతున్నావేమిట్రా ?'

'నేను ముందే చెప్పి ఏడ్చాను. ఇలాంటి వ్యవహారాలువద్దు బాబోయని, విన్నావూ...' అన్నాను.

'నువ్వు చెప్పి ఏడ్చినమాట నిజమేగానీ, చివరకు నువ్వూవచ్చి ఏడిశావ్ గదరా సన్నాసీ' అన్నాడు కుప్పు.

మేం యిలా మాటల్తో యుద్ధం సాగిస్తున్నప్పుడే, ఎవరో తలుపు తట్టడం వినిపించింది. భయంవల్ల క్షణానికి రెండుసార్లు మా వూపిరి ఆగిపోతున్నట్లు అనిపించింది. అంచేత తలుపుతట్టడం విన్పించనట్టు 'గప్‌చిప్'గా వూరుకున్నాం.

'సార్...' బయటనుంచి పీల్చి కంఠంతో పిలుపు.

'తలుపుతెరిచి చూడ్రా' అన్నాడు కుప్పు.

'ఆ క్రలా హొటల్ టిఫిన్ కడుపులో కెలుకుతోందిరా. నువ్వేతెరు.'

కుప్పుగాడు విసుక్కుంటూ లేచి, దీపం వెలిగించకుండా వెళ్ళి తలుపు తెరిచాడు. వెంటనే తలుపుల్ని తోసుకొని ఎవరో లోపలికి దూరేసరికి, కడుపునొప్పి పేషంటుని అమాంతంగా లేచి కూర్చున్నాను.

లోపల ప్రవేశించింది ఇబ్రహీం. వాడే తలుపులని లోపలగడియపెట్టి, మాయిద్దర్నీ దగ్గరకులాగి, 'చెవిలో రహస్యం' చెప్పాడు. 'సరకు తంజావూరికి వచ్చినసంగతి పోలీసులకు ఎట్లాగో పొక్కింది. దర్బార్ హొటల్లో పోలీసుల 'చెక్కింగ్' జరుగుతోంది.' అని వాడు అంటున్నప్పుడే, శరీరంలో ఎక్కడో దాక్కున్న ప్రాణం బయటకు పారిపోబోయింది; దాన్నిపట్టి అరచేతిలో పెట్టుకున్నాను.

'సరకు పట్టుబడిందా ?' అడిగాడు కుప్పు.

'మేమంత వెర్రివాళ్ళంకాము. వాళ్ళ కళ్ళల్లో కారంకొట్టి మరోచోటుకి తరలించేశాం. ఎట్లాగైనా రెండున్నరబండికే వచ్చేస్తుంది—లెండి. దేనికైనా మంచిది. కాస్త 'జాగర్తగా' వుండాలి. మీరు రూంను ఖాళీచేసేసి, స్టేషన్‌లో వుండండి. మమ్మల్ని చూసినా, తెలియనట్టే మసలుకోవాలి' అని వచ్చినట్టే రహస్యంగా వెళ్ళిపోయాడు ఇబ్రహీం.

క్రలా హోటల్లో చివరిగది భ్రష్టులతో పోలీసువాణ్ణి చూశాక—ఇబ్రహీం సరకు సంగతి పోలీసులకు పొక్కినట్టు తెలిశాక, నా ప్రాణం శరీరంలో వుంటానికి ఇష్టపడలేదు. ఆ క్షణంలో నా అంతరాత్మ ఒక అద్భుతమైన నిర్ణయానికొచ్చింది. 'మేం ముగ్గురం వాటాదార్లం. చెరో అయిదువందలు నష్టంతోపాటు తప్పించుకుంటేచాలు. ఈ 'అనుక్షణం మరణభయాన్ని' యిహ భరించలేం' అన్నదే నా నిశ్చయం. 'సరకు వచ్చినా రాకపోయినా,

లాభదాయకం, అధునాతనం అయిన చిన్నతరహా
కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయ పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు **'అధునాతన కుటీరపరిశ్రమలు'** అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకు చోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీన్లో వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్డబైండ్ ప్రతిధర రూ. 15-50, తపాల ఖర్చు రూ. 2.00 ఇతర ప్రతులు : ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50; హిందీ రూ. 16-00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ 13.

COTTAGE INDUSTRY (AWN-67) P. B. 1262 Behind Recruiting office Near Red Fort, Jamuna Road, Delhi-6. Telephone: 262835.

ఫోస్ఫోమిన్,
శక్తిని వెంపొందించును
ఆకలిని అధికము చేయును
సహనశక్తిని
హెచ్చించును,
శరీరముయొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును

అవును —
కుటుంబము అంతటికి
ఫోస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపల్ గ్లిసరోఫోస్ఫేట్లుగల అనుపమమైన పండ్ల రుచిగల టానిక్.

SQUIBB® TTT® [illegible]

SARABHAI CHEMICALS

shilpi sc 50/67 Tel.

దొంగనోట్లు

కుప్పుగాడు నాతో అంగీకరించినా అంగీకరించకపోయినా, రెండున్నరబండికి 'సుబ్బారంగా' పూరికివెళ్ళి హాయిగా నిద్రపోవాల్సిందే అని నిశ్చయించుకున్నాను. ఈ నిశ్చయానికి రాగానే నా మనసు కుదుటపడింది. బయటికి వెళ్ళిన ప్రాణం మళ్ళీ శరీరంలోని యథాస్థానానికి చేరింది.

స్టేషన్‌లో టిక్కెట్లు కొన్నాక, చివరి గది ప్రభృతులు అక్కడకూడా మమ్మల్ని వెంటాడివచ్చినదాన్ని చూపించాడు కుప్పు.

'వస్తే మనకేం? మనం దొంగలించబోతున్నామా ఏమిటీ?'

నా మాటల్లోని స్థైర్యాన్ని కుప్పుగాడు అర్థం చేసుకోలేకపోయాడు. రైలెక్కాక మేం ధారాళంగా మాట్లాడుకోగలిగాం.

'నాదో చిన్న అనుమానం. ఈ ఇబ్రహీం, సోముగాడు, ఆ చివరి గదివాళ్ళు — వీళ్ళంతా ఒక్కే ముఠావాళ్ళు. మన్ని మోసంజేసి డబ్బు కాజేశారు. పోలీసు భీతిని చూపించి మన్ని తరమేస్తున్నారు' అన్నాను.

'ఇబ్రహీం అలాంటివాడు కాడు. సోము అట్లా కన్పిస్తున్నాడా?'

'కాసేపాగు. బండి బయల్దేరేలోపల తేలిపోతుందిలే' అన్నాను.

బండి బయల్దేరేలోగా సోముగానీ, ఇబ్రహీంగానీ రారనే నా నమ్మకం. అలా వచ్చినా, నా అయిదువందలూ లాక్కొని, విరమించుకోవాలన్న సంకల్పాన్ని కుప్పుకి చెప్పలేదు. అనుకున్నట్టే వాళ్ళిద్దరూ పత్తాలేరు.

'ప్రొద్దున్నే ఇబ్రహీంను కల్సుకుని అడిగితే...' అన్నాడు కుప్పు.

'నువ్వుండి చూసిరా.'

'నేను మట్టుకా?'

'అబ్బాయ్! ఈ గవర్నమెంటుతో పోటీచేసి, నోట్లు ముద్రించి వ్యాపారం చెయ్యడానికి నాకు సామర్థత లేదు' అన్నాను నవ్వుతూ.

'ఇచ్చిన పైకాన్ని మాత్రమే అడుగుదాం'

'దానికి నువ్వే చాలుగా? నీ ఫ్రెండేగా ఇబ్రహీం?'

ఇంజన్ కూతేసింది. బండి తంజావూరు స్టేషన్ ప్లాట్‌ఫారాన్ని దాటింది. నా (అ) ధర్మఖాతాలో, మనసులో, అయిదువందలకు ఖర్చు రాసేశాను. ●